apmas 20 Years of Journey — Empowered Communities

Aide à l'Enfance de l'Inde et du Népal



# గొర్రెలు, మేకలలో కాలి పుండ్ల వ్యాధి

కాలి పండ్ల వ్యాధి, గిట్టల పుండ్లు, బురద పుండ్లు,అడుగు తెగులు మరియు పొగాల్లు అని వ్యవహరిస్తుంటారు.

## ముఖ్య సూచనలు:

- ఫ్లూజో బాక్టీరియమ్ నెక్రోఫోరం, స్పోరోఫొరస్నో డోసిస్  బాక్టీరియా వలన వ్యాప్తి చెందుతుంది
- వర్షా కాలంలో, బురద నేలల్లో తిరిగినప్పుడు వ్యాధి సోకుతుంది
- వ్యాధి సోకిన జీవాలు ఉత్పాదక శక్తిని కోల్పోయి, ఒక్కోసారి మరణాలు సంభవిస్థాయి
- బాక్టీరియా ఎరువులోనికి పాకలోని నేల మీదకు ప్రవేశించి, ఇతర ఆరోగ్యవంతమైన జీవాలకు వ్యాప్తి చెందుతుంది

## లక్షణాలు:

- జీవాల గిట్టల మధ్యచర్మము తేమతో కూడి, మెత్త బడి, వాచి చిట్లిపోతాయి
- ఒక్కోసారి గిట్టలు అడ్డదిడ్డంగా పెరిగి చర్మము నుండి వేరు పడతాయి. కొన్ని సమయాల్లో రాలిపోతాయి
- ఒక కాలికి కానీ, అన్ని కాళ్ళకు కానీ ఈ వ్యాధి సోకుతుంది
- కాళ్ళ గిట్టల మధ్య దుర్వాసనతో కూడిన పుండ్లు ఏర్పడతాయి
- కాళ్ళ గిట్టల నొప్పులు ఎక్కువయ్యి కుంటుతూ నడుస్తాయి. వంగి మోకాళ్ళ మీద కూర్చొని మేస్థాయి
- మంద నుండి వేరు పడి నడువలేక వెనుకబడి పోతాయి
- వ్యాధి సోకిన జీవాలను మందనుండి వేరు చేసి వైద్యము అందించి బాగుచేయాలి
- చికిత్సకు లొంగనిచో వాటిని మందనుండి తొలగించాలి







## చికిత్స:



ఎక్కువ ఖర్చుతో కూడిన చికిత్స కన్నా, తక్కువ ఖర్చుతో మెరుగైన యాజమాన్య పద్దతులు పాటించిట్లయితే వ్యాధిని తొందరగా అరికట్టవచ్చును. మెరుగైన వైద్యము సకాలములో అందించి వ్యాధిని నయంచేయవచ్చును.

1. అస్తవ్యస్తంగా పెరిగిన గిట్టలను సక్రమముగా కత్తరించి, పరిశుభ్రంగా ఉంచాలి

2. ఫుట్ బాత్ (మందులతో కూడిన నీరున్న చిన్న తొట్టె) ఉపయోగించి జబ్బును కొంత వరకు అరికట్ట వచ్చును. 10% జింక్ సల్ఫేట్ లేదా, 8% పొటాసియం పర్మాంగనేట్ లేదా, 5% ఫార్మలీన్ కలిపిన నీళ్ళతొట్టెలో జీవాలను 5 నుండి 10 నిమిషాలు నిలపెట్టాలి

3. యాంటి బయాటిక్స్ మందులు ఇవ్వాలి

4. కాళ్లను 10% మైలుతుత్తము లేదా, 10% జింక్ సల్ఫేట్ లేదా 5% ఫార్మాలిన్ తో శుభ్రము చేసి లోరాక్సిన్, టాపికుర్, చార్మిల్ ప్లస్ వంటి మందులు పై పూతగా వాడాలి. నొప్పులు తగ్గటానికి మందులు వేయాలి.

5. inj.ceftiofur sodium, tazobactram మందులు కేజీ శరీర బరువుకు 1.10 mgs  చొప్పున 7 నుండి 8 రోజులు పశువైద్యుల పర్యవేక్షణలో  వాడాలి

6. జివాల పాకలోని మట్టిని 12 అంగుళాల వరకు తొలగించి, పొడి సున్నము పాక మొత్తము చల్లి, మరల కొత్త మట్టిని 6 అంగుళాల మేర వేయాలి. ఇలా చేయడం వలన పాకలో నేల మీద వున్న బ్యాక్టీరియాను తొలగించ వచ్చును

7. రాత్రి వేళలో పొలాల్లో మంద పెట్టు జీవాలను ప్రతి రోజూ కొత్తచోట మందపెట్టాలి

8. జీవాలు నీరసపడకుండా  జావ, ఉప్పు బెల్లముతో కలిపి త్రాగించాలి

9. లేత పశుగ్రాసాన్ని, తేలికగా జీర్ణమగు దానాను అందివ్వాలి. జీవాలను బురద, చిత్తడి నేలలలో తిరుగ నియ్యరాదు

